ప్రజాశక్తి

శుక్రవారం 12 ఏప్రిల్ 2024 | 8 పేజీలు



తిరుపతి

చిత్తూరు

సాంఘిక అసమానతలు రూపుమాపాలి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కషి చేసిన గొప్ప సామాజిక వేత్త, గొప్పమానవతావాది మహాత్మా జ్యోతి రావ్ పూలే అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు సిపిఎం ముందు భాగంలో ఉంటుందని తెలిపారు. ఆయన ఆశయాలకు విఘాతం కలిగించేలా బీజేపీ ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ బీహార్ లో చేసిన ఎన్నికల ప్రసంగం ఉందన్నారు. సనాతన ధర్మం గురించి ఆయన చెబుతున్న అబద్దాలను 150 సంవత్సరాల క్రితమే జ్యోతిరావు పూలే సనాతన ధర్మం పేరు తో జరిగే కుల ఆధిపత్య విధానాలను ఖండించారని

వాడవాడలా జ్యోతిరావు పూలెకు నివాళి

తిరుపతిలో సిపిఎం ఆధ్వర్యంలో...

గుర్తుచేశారు. సనాతన ధర్మం పేరు తో స్త్రీలను విద్యకు దూరం చేస్తే ఆ కాలంలోనే అటువంటి దురాగతాలను ఎదిరించి స్త్రీ విద్య అభ్యున్నతికి కషి చేసిన మహానీయుడు జ్యోతి రావు పూలే అని కొనియాడారు. ఆదర్శాలు చెప్పటమే కాదు చేసి చూపిన మహానేత జ్యోతిరావు పూలే కి ఆయన బాటలో పయనిస్తూ, రానున్న ఎన్నికల్లో బిజెపి దాని మతోన్మాద ,ప్రజా వ్యతిరేక విధానాలను, కార్మిక వ్యతిరేక విధానాలను ఓడించడం కోసం అందరం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

వేమన విజ్ఞాన కేంద్రంలో జ్యోతిరావ్‌పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున మాట్లాడుతూ న్యాయం కోసం పోరాడిన ధీరుడు జ్యోతిబాపూలే అని కొనియాడారు. ఆనాటి సమాజంలో ఉన్న అంటరానితనం, వివక్షపై గురిపెట్టిన అస్త్రం గులాంగిరి రచన అన్నారు. ఆకాశవాణి విశ్రాంత సంచాలకులు ఆకుల మల్లేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేమన విజ్ఞాన కేంద్రం నాయకులు దామోదరం, నడ్డి నారాయణ, రెడ్డెప్ప, ముఖేష్, తమటం రామచంద్రారెడ్డి, డాక్టర్ బాలాజీ, ఓ.వెంకటరమణ, భాగ్యలక్ష్మి ,మునిలక్ష్మి పాల్గొన్నారు. (వార్తలు 7లో..)

రంజాన్ శుభాకాంక్షలు

జిల్లావ్యాప్తంగా రంజాన్ వేడుకలను ముస్లీం సోదరులు జరుపుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు 4లో

దశాబ్దాలుగా 'దామినేడు' భూ వివాదం

రైతుల గోడు పట్టని ప్రభుత్వాలు, పాలకులు ఎన్నికల హామీగా మిగిలిపోతున్న వైనం

ప్రజాశక్తి- తిరుపతి

తిరుపతి రూరల్‌లోని దామినేడు రైతుల గోడు వినేందుకు అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులూ దాటవేత ధోరణితోనే వ్యవహరిస్తున్నారన్న విమర్శలు పెద్దఎత్తున వినిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో మాత్రమే హామీలు గుప్పిస్తూ... ఆ తర్వాత దాటవేత ధోరణితోనే వ్యవహరిస్తున్నారు. తమకు న్యాయం చేయాలని దశాబ్దాల తరబడి రైతులు తిరుగుతున్నా ' ఇదిగో... అదిగో ' అంటూనే కాలయాపన చేస్తున్నారు. 'మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సమస్య పరిష్కరిస్తా ..!' అంటూ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి 2014లో ఇచ్చిన హామీ నేటికీ నీటిమూటగానే మిగులుతోంది. మళ్లీ తాజాగా ఎన్నిక అటు అధికార పార్టీ, ఇటు ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులు సైతం శెట్టిపల్లి తరహాలో 'దామినేడు' పై దొందాట ప్రారంభించడం గమనార్హం.

రేణిగుంట రహదారిని అనుకుని, దామినేడు గ్రామ పరిధిలో దాదాపు 490 ఎకరాల భూమి ఉంది. స్వాతంత్ర్యానికి పూర్వమే దామినేడు ఇనాం ఎస్టేట్‌గా ఉండేది. ఈ నేపథ్యంలో 1945 తర్వాత అప్పటి ప్రభుత్వం 205 మంది రైతులకు రైత్వారీ పట్టాలను జారీ చేసింది. 1962లో ఆ రైతుల భూములకు గెజిట్‌ను ప్రచురించింది. 1974లో అప్పటి సెటిల్‌మెంట్ అధికారి ఇవన్నీ ప్రభుత్వ భూములుగా పేర్కొంటూ నోటిపై చేశారు. అయితే దీనికి సంబంధించిన ఉత్వర్వులను ఎక్కడా అడంగల్, టెన్ వన్ ఖాతాల్లో నమోదు చేయలేదు. దీంతో వీటన్నింటిలోనూ పట్టాదారులైన రైతుల పేర్లు నమోదయ్యాయి. అప్పటి నుంచి ఆభూములు చేతులు మారుతూ వస్తున్నాయి. ఆఖరికి ఈ భూముల్లో వేసిన వెంచర్లకు తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (తుడా) సైతం అనుమతులు ఇచ్చింది. ఈ నేపథ్యంలో 2008లో ప్రభుత్వం ఈ భూముల రిజిస్ట్రేషన్లపై నిషేధం విధించింది. అయితే అధికార పలుకుబడి ఉన్న వారు మాత్రం తమ భూములకు సిసిఎల్ఎ నుంచి అనుమతులు తెచ్చుకుని ఎంచక్కా రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసుకున్నారు. కానీ సామాన్య రైతుల చేతుల్లోని 263 ఎకరాల భూమిపై మాత్రం నేటికీ ఆంక్షలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తమ భూమిపై హక్కులు ఇవ్వాలని కోరుతూ రైతులు, స్థానికులు అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. కంటి తుడుపు తరువాయి.. 2లో

పోలీసుల అదుపులో..

తిరుమలలో నకిలీ ఐఎఎస్

ప్రజాశక్తి - తిరుమల

నకిలీ ఐఎఎస్‌ను టిటిడి విజిలెన్స్ వింగ్ అధికారులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. శ్రీవారి విఐపి బ్రేక్ దర్శనం కోసం ఐఎఎస్ అవతారమెత్తిన గుంటూరుకు చెందిన నరసింహరావు దర్శనం కోసం ఈవో కార్యాలయంలో జాయింట్ సెక్రటరీ పేరుతో లేఖ ఇచ్చారు. అనుమానం రావడంతో విజిలెన్స్ వింగ్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో నకిలీ ఐఎఎస్‌గా గుర్తించి వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముక్కంటి సేవలో రాష్ట్ర ఎన్నికల అధికారి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ గురువారం కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ అధికారులు సాంప్రదాయ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. తదనంతరం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేద పండితులు ఆశీర్వచనాలు పలికి ముక్కంటి తీర్థప్రసాదాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈనెల 18న ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించనున్నట్లు నెల్లూరు పర్యటనలో భాగంగా మీడియాకు తెలిపారు.

వైసిపి ఆధ్వర్యంలో..

బిసివై ఆధ్వర్యంలో..

టిడిపి ఆధ్వర్యంలో..

'పెద్దాయన'కు పక్కలో 'బల్లెంలా'

పుంగనూరులో 'త్రిముఖ' పోటీ

ప్రజాశక్తి - పుంగనూరు

సార్వత్రిక ఎన్నికల కౌంట్‌డౌన్ ప్రారంభమయ్యింది. ప్రచారానికి సమయం ఇంకా నెలరోజులే ఉండడంతో అభ్యర్థులు తమ తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఉగాది, రంజాన్ పర్వదినాలనూ వదలకుండా ఆయా సామాజికవర్గాలను కలుస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. పుంగనూరు నియోజకవర్గంలో హ్యాట్రిక్ వీరునిగా పేరుగాంచిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి (పెద్దాయన)కి ఈసారి పక్కలో బల్లెంలా త్రిముఖ పోటీ నెలకొంది. కుప్పంలో చంద్రబాబు మెజార్టీకి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పుంగనూరులో పెద్దిరెడ్డి మెజార్టీకి చంద్రబాబు 'చెక్' పెడతామని శపథాలు చేసుకున్నారు. ఈసారి ఎన్నికల్లో పుంగనూరులో త్రిముఖ పోటీ నెలకొంది. పెద్దిరెడ్డికి బల్లెంలా టిడిపి అభ్యర్థి చల్లాబాబు, భారత చైతన్య యోజన పార్టీ వ్యవస్థాపకులు రామచంద్రయాదవ్‌లు బరిలో విస్తృతంగా ఉన్నారు. ఇప్పటికే మూడు పార్టీల అభ్యర్థులు వివిధ రూపాల్లో ఓటర్లను ఆకర్షిస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. పార్టీకి ఉన్న క్యాడర్‌ను బట్టి ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఐదేళ్లలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. టిడిపి అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి వైఎస్ఆర్ అరాచక పాలనకు స్వస్తి పలకాలని, టిడిపికి ఓటేయాలని కోరుతున్నారు. ఇక భారత చైతన్య యోజన పార్టీ రెండు పార్టీలనూ తప్పులు బడుతూ ఒకసారి తనకు అవకాశం ఇవ్వాలని, నియోజకవర్గ రూపురేఖలు మారుస్తానని ప్రచారం చేస్తున్నారు. బిసివై పార్టీ ప్రతి రైతు కుటుంబానికి ఒక ఆవును ఇస్తానని, పరిశ్రమలను నియోజకవర్గానికి తీసుకొస్తానని ప్రచారం చేస్తున్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నియోజకవర్గం మొత్తం ఇప్పటికే రెండు పర్యాయాలు చుట్టేశారు. నియోజకవర్గంలో వైసిపికి ఉన్న క్యాడర్ మొత్తాన్ని గ్రామీణ, మున్సిపల్ ప్రాంతాల నుంచి ప్రతిరోజూ ప్రచారం నిర్వహిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఎప్పటికప్పుడు వారు చేస్తున్న కార్యక్రమాలను సోషల్ మీడియాలో ఉధృతంగా ప్రచారం చేస్తున్నారు. ఏ పార్టీ వారు వచ్చి ఓట్లడిగినా 'మీ పార్టీకే మా ఓటు' అంటూ జనం చాలా తెలివిగా సమాధానమిస్తుండడంతో ఓటరు నాడి అంతుచిక్కకుండా గుంభనంగానే ఉంది. ఒకరేమో అభివృద్ధి అంటారు. మరొకరు అరాచకం అంటారు. ఇంకొకరు పారిశ్రామిక అభివృద్ధి జపం చేస్తారు. ఇవన్నీ ఒక ఎత్తయితే ఎన్నికలకు ముందు డబ్బు, మద్యం ఎవరైతే అధికంగా ఇస్తారో వారికే ఓటు వేసేందుకు ఓటరు సిద్ధంగా ఉంటారని, నాయకులు సైతం వారి వారి ఏర్పాట్లను చాపకింద నీరులా చేసుకుని పోతున్నారు. ప్రచార హోరుతో పట్టణంలో లౌడ్‌స్పీకర్లతో, డీజే సౌండ్ బాక్సులతో, కరపత్రాల పంపిణీ ముమ్మరంగా సాగుతోంది.

సిఐటియు నగర నూతన అధ్యక్షులుగా మాధవ కృష్ణ 2లో

(మొదటి పేజీ తరువాయి)

దశాబ్దాలుగా 'దామినేడు' భూ వివాదం

చర్యగా ప్రభుత్వం విచారణ కమిటీలను నియమించి, పలువురు ఐఎఎస్‌లు పరిశీలించి విచారణ చేపట్టినా మళ్లీ యథాతథంగా నాన్చుడు ధోరణితోనే వ్యవహరిస్తుండటం గమనార్హం. ఇటీవలే తిరుచానూరు – దామినేడు ప్రాంతంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అభ్యర్థులు మళ్లీ పాతపాట అందుకున్నారు. తాము ఎమ్మెల్యేగా గెలిచి, తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే శెట్టిపల్లి తరహాలో దామినేడు భూ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇస్తుండటం గమనార్హం.

తరతరాలుగా పోరాడుతున్నాం

హరికృష్ణ, దామినేడు

మా కుటుంబానికి దామినేడు లెక్కదాఖలా సర్వే నెంబరు 46 లో 11 ఎకరాల భూమి ఉంది. దశాబ్దాల తరబడి ఆ భూమినే నమ్ముకుని పక్కనే ఉన్న చెరువు నీటితో మా కుటుంబం వ్యవసాయం చేసేది. మానాన్న టి నాదముని శెట్టి మూడు దశాబ్దాలుగా కలెక్టర్లు, నెల్లూరు సెటిల్మెంట్ అధికారి, సిసిఎల్ఎల చుట్టూ తిరిగారు. ఆయన చనిపోయాక మా అమ్మ సుబ్బరత్నమ్మ తిరుగుతూనే ఉంది. ఆమె వయస్సు పైబడటంతో ప్రస్తుతం నేనూ అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నాను. అయినా మాకు నేటికీ న్యాయం జరగలేదు. పలుకుబడి ఉన్న వారేమో దర్జాగా సర్వే నెంబర్లు మార్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటున్నారు. తొలిసారి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పోటీచేసేటప్పుడు స్వయానా మా నాన్నకు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే దామినేడు సమస్యను పరిష్కరించే బాధ్యత తనదేనని చెప్పారు. కానీ ఇప్పటికీ పరిష్కారం కాలేదు. ఇప్పుడైనా అవుతుందేమోనన్న ఆశతోనే బతుకుతున్నాం.

21-23 తేదీల్లో శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 21 నుండి 23వ తేదీ వరకు మూడు రోజులపాటు సాలకట్ల వసంతోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. వసంత రుతువులో శ్రీ మలయప్పస్వామివారికి జరిగే ఈ ఉత్సవానికి 'వసంతోత్సవ'మని పేరు. ఈ క్రతువులో సుగంధ పుష్పాలను స్వామికి సమర్పించటమే కాక వివిధ ఫలాలనూ నివేదించడం ఈ వసంతోత్సవంలో ప్రధాన ప్రక్రియ. వసంతోత్సవాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 23న అష్టదళ పాదపద్మారాధన, ఏప్రిల్ 21 నుండి 23వ తేదీ వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

తిరుపతిలో 'భువనేశ్వరి' ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

భువనేశ్వరి ట్రేడ్ ఫేర్ ఎగ్జిబిషన్‌ను తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష, దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, యలమూరి శ్రీనివాసులు రెడ్డి చే గురువారం రాత్రి ప్రారంభించారు. స్థానిక డిబిఆర్ రోడ్లోని యాలమూరు పార్క్ లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ప్రాంగణంలో ఆ ఎగ్జిబిషన్ అధినేత బి శ్రీనివాస్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ప్రతి ఏడాదీ భువనేశ్వరి ట్రేడ్‌ఫేర్ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఏడాది ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని, గతంలో అమర్నాథ్ యాత్ర, వైష్ణవ దేవి ఆలయ యాత్ర, బద్రీనాథ్, కేదార్నాథ్ ఆలయ నమూనాలు, టైటానిక్ షిప్, దుబాయ్ సెట్టింగ్, వరల్డ్ వండర్స్, తదితర నమూనాలతో ప్రవేశ ద్వారం ఏర్పాటు చేసామని గుర్తు చేశారు. ఈ ఏడాది చేప నోరు ప్రవేశ ద్వారం ఏర్పాటు చేశామన్నారు. దీంతో పాటు పిల్లల కోసం ప్రత్యేకంగా అవెంజర్స్ షో ప్రవేశాన్ని అందుబాటులో ఉంచామన్నారు. ఎగ్జిబిషన్ ప్రవేశ రుసుము రూ.50. ఆసక్తి గల చిన్నారులకు అవెంజర్ షో ప్రవేశానికి అదనంగా 30 రూపాయలు రుసుం చెల్లించాల్సి ఉంటుందన్నారు. 100కు పైగా స్టాల్స్, 40 కి పైగా అమ్యూజ్‌మెంట్లతో 60 రోజులు పాటు నిర్వహించే ఈ ఎగ్జిబిషన్, ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటలకు నుంచి రాత్రి 10గంటల వరకు ఉంటుందన్నారు. దీనిని తిరుపతి పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్లాటినమ్ జ్యువెలరీతో ఉగాది వేడుకలు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

ఉగాది అంటేనే అచ్చమైన, స్వచ్ఛమైన తెలుగు పండుగ. తెలుగు సంవత్సరాది. వసంత రుతువు ఆగమనాన్ని సూచిస్తుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్నాటక దక్షిణాది రాష్ట్రాలు హిందూ నూతన సంవత్సర ప్రారంభానికి గుర్తుగా ఈ పండుగను జరుపుకుంటారు. ఉగాది ప్రారంభాలకు పర్యాయపదంగా పిలుస్తారు. స్వచ్ఛమైన, విలువైన ప్లాటినంను బహుమతిగా ఇవ్వడం కంటే ఏముంటుంది? అంటున్నారు ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ వైశాలి బెనర్జీ. జిఆర్‌టి జ్యువెలరీ మేనేజింగ్ డైరెక్టర్ జిఆర్ ఆనంద్ అనంత పద్మనాభన్ మాట్లాడుతూ ఉగాది అనేది ఆశ, సానుకూలత, ఆనందంతో కూడుకుందన్నారు. అరుదైన, విలువైన, ప్లాటినం ఆభరణాలు సంప్రదాయ దుస్తులు, పాశ్చాత్య దుస్తులు, సాధారణ దుస్తులు వీటిలో ఏ దుస్తులుకైనా సరిపోతాయన్నారు. జీఆర్టీ జ్యువెలర్స్ మేనేజింగ్ డైరెక్టర్ జీఆర్ రాధాకృష్ణన్, కళ్యాణ్ జ్యువెలర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేష్ కళ్యాణరామన్, జోయాలుక్కాస్ గ్రూప్ చైర్మన్ జాయ్ అలుక్కాస్ పాల్గొన్నారు. విలువైన రాళ్లతో కూడిన ప్లాటినం ఆభరణాలు ఈ ఉగాదికి ప్రధాన వేదికగా నిలుస్తాయన్నారు.

నేడు ఈవిఎంల రాండమైజేషన్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఈ నెల 12వ తేదీన ఈవీఎంల రాండమైజేషన్ ప్రక్రియ జరగనున్నదని, దీనికి సంబంధించి నియోజకవర్గాలలోని ఇంటర్మీడియట్ స్ట్రాంగ్ రూమ్ లు పక్కాగా ఉండాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర ఆదేశించారు. గురువారం ఉదయం ఆర్. ఓ లు, ఏ.ఆర్. ఓ లు, సెక్టోరల్ అధికారులు, తహశీల్దార్లు, ఎం.పి.డి.ఓ లు, మునిసిపల్ కమిషనర్లతో జాయింట్ కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన ఈవీఎంల రాండమైజేషన్ ప్రక్రియ జరగనున్నదని, దీనికి సంబంధించి అన్ని నియోజకవర్గాలలోని ఇంటర్మీడియటరీ స్ట్రాంగ్ రూములు పక్కాగా ఉండాలని అన్నారు. గ్రామ వార్డు స్థాయిలలో ఇంకనూ ఉన్న బ్యానర్లు, పోస్టర్లను ఇతర ఉల్లంఘనలను తొలగించాలని, ఎక్కడైనా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరగకుండా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయా లేదా అని సంబంధిత బిఎల్‌ఓలు, సెక్టార్ అధికారులు సరి చూసుకోవాలని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ పెంచల కిషోర్ పాల్గొన్నారు.

సిఐటియు నగర నూతన అధ్యక్షులుగా మాధవ కృష్ణ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

సిఐటియు తిరుపతి నగర నూతన అధ్యక్షులుగా ఎన్.మాధవకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విస్తృతస్థాయి సమావేశం గురువారం ఉదయం సిఐటియు జిల్లా కార్యాలయంలో పి.బుజ్జి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ తిరుపతి నగరంలో కార్మిక వర్గం నేడు చాలా తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటుందని, ఏ ఒక్కరికి సరైన సౌకర్యాలు లేవని, కనీస వేతనాలు అందడం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను కార్మికలోకం తిప్పికొట్టాలన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించడానికి కార్మికులందరూ ఏకం కావాలన్నారు. సిఐటియు తిరుపతి నగర నూతన అధ్యక్షులుగా ఎన్.మాధవకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్, టి.సుబ్రమణ్యం, గంగులప్ప, తంజావూరు మురళి, వాసు, చంద్రశేఖర్ భాగవతార్, ముఖేష్ ఆనంద్ పాల్గొన్నారు.

తిరుపతిలో ఆరణి శ్రీనివాస్, పసుపులేటి

రంజాన్ పండుగ నమాజ్‌లో ఉద్రిక్తత

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

బూర్జువా రాజకీయ నాయకుల తీరుతో పవిత్రమైన రంజాన్ పండుగ రోజు ముస్లిం సోదరుల మధ్య ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... ప్రతి ఏడాది లాగే ఈ ఏడాదీ గురువారం వేకువజాము నుంచే ఈద్గా మైదానంలో రంజాన్ ప్రార్థనలు నిర్వహించారు. నగరంలోని పలు ప్రాంతాల నుంచి వివిధ పార్టీలకు చెందిన ముస్లిం సోదరులు ఐక్యంగా ఒకే చోట చేరి ప్రార్థన నిర్వహించడం పరిపాటి. అందులో భాగంగా గురువారం ఉదయం ముస్లిం సోదరులందరూ భక్తిశ్రద్ధలతో నమాజ్ చేశారు. ఈ సందర్భంగా జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు అక్కడికి చేరుకొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. అప్పటి వరకూ అంతా సవ్యంగానే సాగింది. ప్రార్థన ప్రాంతాల్లోకి వచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థి ఉన్నట్లుండి ఎన్నికల ప్రచారం చేపట్టడంతో ఆరణి శ్రీనివాసులు పై ముస్లింలు మండిపడ్డారు. పవిత్ర రంజాన్ రోజున నమాజ్ వద్దకు వచ్చి శుభాకాంక్షలు తెలపాలి తప్ప ప్రచారం చేయడం తగదని హెచ్చరించారు. ఆరణి శ్రీనివాసులు వద్ద నుండి మైకును లాక్కొని ఇక్కడి నుండి వెళ్ళాలని సూచించారు. దీంతో ఒక వర్గానికి చెందిన ముస్లింలు మరో వర్గానికి చెందిన ముస్లిం సోదరులతో గొడవకు దిగారు. ప్రార్థన సమయంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రాజకీయ నాయకుల తీరు వల్ల ముస్లింలలో వారిలో వారు కొట్టుకునే విధంగా చేశారు. ఎట్టకేలకు మత పెద్దలు కలగ చేసుకోవడంతో గొడవ సద్దుమణిగింది.



పూతలపట్టులో రంజాన్ వేడుకలు

విద్యార్థులు సవ్యసాచిలా విజయం సాధించాలి

డాక్టర్ మేడసాని మోహన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

జాతీయ గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్ లో తలపెట్టిన రాత పోటీ పరీక్షలలో విద్యార్థులు పాల్గొని పద్మవ్యూహంలో కెళ్ళొచ్చిన అర్జునుడిలా పిల్లలు వారి జ్ఞానాన్ని పెంచుకోవాలని జాతీయ గీతా ప్రచార సమితి ఆంధ్రప్రదేశ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మేడసాని మోహన్ పిలుపునిచ్చారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరులతో మాట్లాడారు. వేదాలు మనకు ఇచ్చిన గొప్ప సారాంశాన్ని అర్థం చేసుకుని దానితో జీవితాన్ని సుఖమయం చేసుకునే అవకాశం ఉందన్నారు. జ్ఞానానికి సమానమైంది ఈ భూ ప్రపంచంలో ఏదీ లేదని, విద్యార్థుల్లో గొప్ప భావాలు కలిగించడానికి గీతా ప్రచార సమితి ముందుకు రావడం అభినందనీయమన్నారు. సెప్టెంబర్ మాసంలో రేణిగుంట మార్గంలోని కృష్ణ తేజ విద్యాసంస్థలలో ఈ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. ఔత్సాహిక విద్యార్థులు ఈ పోటీ పరీక్ష రాయడానికి 108 రూపాయలు దరఖాస్తు రుసుమును చెల్లించాలన్నారు. చెల్లించలేని విద్యార్థులకు తమ సహకారం అందించి పరీక్షకు ముందుకు పంపుతామన్నారు. ఈ పోటీ పరీక్షలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా రూ.18 వేల రూపాయలను అందిస్తామన్నారు. సమితి అధ్యక్షులు వెంకటేశ్వర్లు, నిర్వాహకులు అంకమనాయుడు, జయరాజు, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

నిందితురాలి అరెస్ట్

చిత్తూరు కోర్టుకు నిందితురాలిని తరలించిన పోలీసులు

ప్రజాశక్తి- సోమల

2018వ సంవత్సరంలో సోమల మండలం రావులపల్లె గ్రామానికి చెందిన గోవిందప్ప(35)ను భార్య కుమారి ప్రియుడు వెంకటరమణతో కలసి రోకలి బండతో తలపై మోదీ హత్య చేశారు. ఈ సంఘటనపై అప్పట్లో కేసు నమోదు కాగా కుమారిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. తిరిగి వచ్చిన ఆమె కోర్టు వాయిదాలకు హాజరు కాకుండా గైర్హాజరవుతూ పరారీలో ఉంది. దీంతో ఆమెను అరెస్టు చేసి చిత్తూరు ఏడిజె కోర్టుకు తరలించగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఎస్సై వెంకట నరసింహులు తెలిపారు.

ఆస్తి పన్నుపై 5 శాతం రాయితీ

- మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణ పరిధిలోని ఆస్తి పన్ను, ఖాళీజాగా పన్నులను ఏప్రిల్ నెలాఖరులోపు ఏకమొత్తంగా చెల్లించేవారికి పన్నుపై 5 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటరమణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్తి, ఖాళీ స్థల పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పన్ను చెల్లింపులు పురపాలక సంఘంలో ప్రత్యేక కౌంటర్లు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సెలవు రోజుల్లో కూడా అందుబాటులో ఉంటాయన్నారు. పట్టణంలోని వార్డు, సచివాలయంలోని కౌంటర్లలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పన్నులు చెల్లించి ఆన్‌లైన్ రశీదు పొంద గలరని సూచించారు. పన్నులను ఆన్‌లైన్‌లో కూడా చెల్లించొచ్చన్నారు. పన్ను చెల్లించి పురపాలక అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు.

పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పోస్టల్ బ్యాలెట్‌ను సద్వి నియోగం చేసుకోవాలని వైయస్ఆర్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సికె వెంకటనాథరెడ్డి కోరారు. ఈ ఏడాది మే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల డ్యూటీ వచ్చిన ఉద్యోగ, ఉపాధ్యాయులు ఫారం నెంబర్-12ను పూర్తిచేసి ఎన్నికల డ్యూటీ ఆర్డర్ కాపీ జిరాక్స్, ఓటర్ కార్డు జిరాక్సు జతచేసి ఓటు ఉన్న సంబంధిత తహశీల్దార్ కార్యాలయం లేదా నియోజకవర్గంలోని తహశీల్దార్ కార్యాల యంలోగాని ఈ నెల 14లోపు అందజేస్తే వారు ఫెసిలిటేషన్ సెంటర్లో ఓటు వేసేందుకు అవకాశం ఇస్తారన్నారు. ఎన్నికల డ్యూటీ వచ్చిన ప్రతి ఉద్యోగ, ఉపాధ్యాయుడు తప్పక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైఎస్ఆర్‌టిఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు సికె వెంకటనాథ్‌రెడ్డి కోరారు.

అగ్నిప్రమాదంలో రూ.2 లక్షలు నష్టం

ప్రజాశక్తి - చక్రాయపేట

మండలంలోని మారెళ్లమడక గ్రామం పంట పొలాల వద్ద కొందరు ఆకతాయిలు నిప్పు పెట్టడంతో రూ.2లక్షల మేర ఆస్తి నష్టం వచ్చిందని రైతులు బొజ్జ నాగిరెడ్డి, సుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి, రఘునాథ రెడ్డి, మాడి రామసుబ్బారెడ్డి తెలిపారు. తమతో పాటు మరికొందరి మోటర్లు, ఎలక్ట్రీషన్ వైర్లు కాలిపోయాయని వాపోయారు. ఇలాంటివి పురావతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

పాల ట్యాంకర్‌ను ఢీకొన్న బైక్

యువకుడు దుర్మరణం

మంచు కారణంగా ప్రమాదం

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: పాలట్యాంకర్ ద్విచక్రవాహనం ఢీకొన్న ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. గంగాధర నెల్లూరు సిఐ శంకర్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని సుందరరాజపురం వద్ద బంగారెడ్డిపల్లికి చెందిన దండుపాని కుమారుడు ఆర్య(25) బైక్‌పై తెల్లవారుజామున 5.30 గంటలకు చిత్తూరు నగరానికి వెళ్తుండగా మంచు కారణంగా పక్కనే ఉన్న పాల ట్యాంకర్‌ను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో ఆర్య తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతన్ని 108 ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు అప్పటికే ఆర్య మరణించినట్లు

ధృవీకరించారు. అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం తరువాత ఆర్య మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్తుడు అరెస్ట్

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్తుని అదుపులోకి తీసుకున్నట్లు తిరుపతి రూరల్ సిఐ తమీమ్ మహమ్మద్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్న వారిపై నిఘా ఉంచామని తెలిపారు. ఈ మేరకు గురువారం ఉదయం 150 బైపాస్ రోడ్డు ఓటేరు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న జీవకోనకు చెందిన మణి (30) అదుపులోకి తీసుకున్నామన్నారు. ఇతను పలు ప్రాంతాల్లోని ఇళ్లలో చోరీలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైందన్నారు. సదరు నిందితుడు పాత నేరస్తుడు అని వెల్లడించారు. ఇతను వద్ద నుంచి రూ.2,20,000ల విలువ గల 109 గ్రాముల బంగారం, 109 గ్రాముల వెండి నగలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితుడు అరెస్టుకు సహకరించిన పోలీసు అధికారులు సిబ్బందికి ఎస్పీ రివార్డులు అందజేయనున్నట్లు తెలిపారు.

నమ్మించి మోసగించడంలో జగన్ దిట్ట

ప్రజాశక్తి - వేంపల్లె

ప్రజలను, రైతులను ఒక్క ఛాన్స్ పేరుతో నమ్మించి మోసగించడంలో సిఎం జగన్‌మోహన్ రెడ్డి దిట్ట అని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అ న్నారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అయిదేళ్ల వైసిపి పాలనలో సిఎం జగన్‌రెడ్డి నైజం బయట పడిందన్నారు. ఏరు దాటినంత వరకు ఓడ మల్లన్న, దాటాక బోడి మల్లన్న అనడం జగన్ రెడ్డికి అలవాటుగా మారిందని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు చెప్పింది ఒకటి.. అధి కారంలోకి వచ్చాక మరోకటి అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను నమ్మించి

ఎన్.తులసిరెడ్డి

మోస గించారని విమర్శించారు. మద్యనిషేధాన్ని దశల వారీగా అమలు చేస్తానని చెప్పి మద్య నిషేధం అమలు చేస్తున్నారని తెలి పారు. పేదలకు 25లక్షల ఇళ్లు నిర్మిస్తానని చెప్పి 25వేల ఇళ్లు కూడా నిర్మించి ఇవ్వలే దని అన్నారు. ఆరోగ్యశ్రీ ఆనారోగ్యశ్రీగా మారినట్లు చెప్పారు. జలయజ్ఞం కింద పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తానని చెప్పి ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయ లేదని విమర్శించారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పి ఒక్క హామీని నెరవేర్చలేదని తెలిపారు. 2.30 లక్షల ఖాళీగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి చేయలేదన్నారు. సిఎం జగన్ చెప్పే మాట లకు ప్రజలు, రైతులు, ఉద్యోగులు, నిరు ద్యోగులు మళ్లీ నమ్మి మోస పోవద్దన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్య ర్థులను గెలిపించాలని తులసిరెడ్డి కోరారు.

ప్రమాదవశాత్తు కార్మికుడు మృతి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధి లోని చిలమకూరు ఐసిఎల్ కర్మాగారంలో పని చేస్తున్న రా మాంజనేయులు అనే కార్మికుడు ప్రమాద వశాత్తు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ముద్దనూరు మండలం పెనికలపాడుకు చెందిన రామాం జనేయులు కర్మాగారంలో డ్రిల్లింగ్ పనిచేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు పైనుండి కింద పడి మృతి చెంది నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దు టూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

పది మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-గాలివీడు

బస్టాండ్ ఆవరణంలో అక్రమంగా పది మద్యం బాటిళ్లు కలిగివున్న పందెలపల్లి గ్రామం వద్దేపల్లి కి చెందిన పశువుల శ్రీరాములును అరెస్టు చేసినట్లు ఎస్ఐ వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఇప్పటికే మండలంలో అనేక గ్రామాల్లో అక్రమంగా మద్యం కలిగివున్న వ్యక్తులను అరెస్టు చేస్తున్నామని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అక్రమంగా మద్యం కలిగి విక్రయాలు జరిపేవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం)

తిరుపతి సెబ్‌స్టేషన్ పరిధిలోని మారుతీనగర్‌కు చెందిన కష్టమూర్తి అనే వ్యక్తి హర్యానా రాష్ట్రానికి చెందిన 25 మద్యం బాటిల్‌లను కలిగి ఉండడంతో మద్యాన్ని స్వాధీనం చేసుకొని అతని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సెబ్ సిఐ సిహెచ్ సుబ్బారెడ్డి తెలిపారు. పట్టుబడిన మద్యం విలువ సుమారు రూ.15,750లు ఉంటుందన్నారు. ఈ దాడులలో సెబ్ ఎస్సై స్వామినాథన్, సిబ్బంది రామచంద్ర, మనోహర్, వినోద్, చిరంజీవి, శివ, స్వాతి పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న సెబ్ అధికారులు

58 మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి- తవణంపల్లి

మండల కేంద్రంలో గురువారం కాణిపాకం క్రాస్ వద్ద రామయ్య మోటార్ వాహనం నుండి 58 మద్యం బాటిళ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తవణంపల్లి ఎస్సై సుధాకర్ రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నలిశెట్టిపల్లి గ్రామానికి చెందిన ఎం.రామయ్య తండ్రి ఎం. కృష్ణయ్య ఉదయం ద్విచక్ర వాహనంలో 58 మద్యం బాటిళ్లను అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపడం ఎస్ఐ తెలిపారు.

పోలీసుల కవాత్

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి

స్థానిక పోలీసు స్టేషన్ పరిధిలో కేంద్ర బలగాలు శశ్రసిమా బల్ సముదాయం, సరిహద్దు దళం ఎస్ఐ బి.కృష్ణయ్య, సిబ్బందితో కలిసి గురువారం బైరెడ్డిపల్లి ప్రధాన వీధుల్లో కవాత్ నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజలందరూ నిర్భయంగా ఓటు వేయాలని అవగాహన కల్పింస్తూ కవాత్ చేసినట్లు పేర్కొన్నారు. ఏఎస్ఐ త్యాగరాజులు కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

రెండు ట్రాక్టర్లు, జెసిబి పట్టివేత

ప్రజాశక్తి-చెన్నూరు

మండల పరిధిలోని కనపర్తి గ్రామ సమీపంలో పెన్నా నది నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను, ఒక జెసిబిని పట్టుకుని, చెన్నూరు పోలీస్ స్టేషన్ తరలించినట్లు సిఐ పార్థసారథి తెలిపారు. పక్క సమాచారం రావడంతో రెవెన్యూ అధికారులతో కలిసి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు, జెసిబి చెన్నూరు పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

IN THE COURT OF THE IV ADDITIONAL DISTRICT JUDGE :: TIRUPATI
I.A. No. 28 OF 2022
O.S.No.109 OF 2016
A.Obul Reddy & others
...Petitioners/Plaintiffs
Vs
A.Devarajulu Reddy & others
Respondents/Defendants
NOTICE TO THE RESPONDENTS
No.2, 8, 13 to 15
To
R-2: A.Kumara Swamy, S/o Late A.Nalla Reddy, Attur Village, Renigunta Mandal, Tirupati District.
R-8 G.Varalakshmi, W/o G.Sundara Rami Reddy, Gajulamandyam Village. Renigunta Mandal, Tirupati District.
R-13 A.Subramanyam Reddy, S/o Late A.Balamuni Reddy, Attur Village, Renigunta Mandal, Tirupati District.
R-14 A. Srihari Reddy, S/o Late A Balamuni Reddy, Attur Village, Renigunta Mandal, Tirupati District.
R-15 A.Srivani, D/o Late A Balamuni Reddy, Attur Village, Renigunta Mandal, Tirupati District.
Please take notice that the above matter is posted to 02.05.2024 for your appearance and you have to appear before the said court on that day, either by yourself or through your advocate at about 10.30 am. or else you will be set exparte and the case will be proceeded in your absence.
Date of hearing: 02.05.2024
M.Vani,
P. Muralikrishna Reddy,
Advocates, Tirupati

IN THE COURT OF THE IV ADDITIONAL DISTRICT JUDGE :: TIRUPATI
I.A. No. 27 OF 2022
O.S.No.109 OF 2016
A.Obul Reddy & others
...Petitioners/Plaintiffs
Vs
A.Devarajulu Reddy & others
Respondents/Defendants
NOTICE TO THE RESPONDENTS
No.2, 8, 13 to 15
To
R-2: A.Kumara Swamy, S/o Late A.Nalla Reddy, Attur Village, Renigunta Mandal, Tirupati District.
R-8 G.Varalakshmi, W/o G.Sundara Rami Reddy, Gajulamandyam Village. Renigunta Mandal, Tirupati District.
R-13 A.Subramanyam Reddy, S/o Late A.Balamuni Reddy, Attur Village, Renigunta Mandal, Tirupati District.
R-14 A. Srihari Reddy, S/o Late A Balamuni Reddy, Attur Village, Renigunta Mandal, Tirupati District.
R-15 A.Srivani, D/o Late A Balamuni Reddy, Attur Village, Renigunta Mandal, Tirupati District.
Please take notice that the above matter is posted to 02.05.2024 for your appearance and you have to appear before the said court on that day, either by yourself or through your advocate at about 10.30 am. or else you will be set exparte and the case will be proceeded in your absence.
Date of hearing: 02.05.2024
M.Vani,
P. Muralikrishna Reddy,
Advocates, Tirupati

భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

ఓజిలిలో చిన్నారుల ఆలింగనం

గూడూరు పట్టణంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

- ఈద్గా వద్ద ముస్లింల ప్రార్థనలు
- ఈద్ ముబారక్ తెలిపిన నేతలు

ప్రజాశక్తి-రామచంద్రాపురం(చంద్రగిరి): పవిత్ర రంజాన్ పండగను ఉమ్మడి జిల్లాలో ముస్లింలు ఘనంగా జరుపుకొన్నారు. గురువారం నూతన దుస్తులు ధరించి చిన్నా పెద్దా తేడా లేకుండా ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వైసీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, టీడీపీ అభ్యర్థి పులివర్తినాని తనయుడు వినీల్ వేర్వేరుగా చంద్రగిరి సమీపంలోని రెడ్డివారిపల్లి ఈద్గా మైదానం వద్దకు చేరుకొని ముస్లింలతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. తిరుపతి రూరల్ మండలం సి మల్లవరం వద్ద జరిగిన ప్రార్థనల్లో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పాల్గొన్నారు. మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ అన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా గురువారం పుదిపట్లలో ఈద్గా ప్రార్థన మందిరంలో ఆయన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.

నాయుడుపేట: రంజాన్ సందర్భంగా నాయుడుపేట టిడిపి నేత 786 ఎస్‌కే రఫీ ఇంట్లో ఏర్పాటు చేసిన విందుకు సూళూరుపేట నియోజకవర్గ టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నేతలు హాజరైయ్యారు. రఫీ ఇటీవల వైసీపీని వీడి టీడీపీలో చేరారు. తొలిసారిగా ముఖ్య నేతలకు ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. నాయుడుపేటలోని మంగపతి నాయుడు నగర్‌లోని ఆయన నివాసం వద్ద అతిథ్యం ఇచ్చారు. నాయకులు గంగా ప్రసాద్, విజయభాస్కర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, రాజేంద్ర, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గూడూరు టౌన్: పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని దర్గా వీధిలో ఉన్న ఈద్గా వద్ద ముస్లింలు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. పెద్దల సమాధులను సందర్శించి వారిని గుర్తు చేసుకున్నారు. స్థానిక యువకులు మజ్జిగ పంపిణీ చేశారు. ప్రార్థనల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళి, కోర్టు సెంటర్ వద్ద ఉన్న మసీదులో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

పూతలపట్టు: మండలంలోని ముస్లిం సోదరులు గురువారం భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగ వేడుకలను జరుపుకున్నారు. ఉపవాసంతో ఉన్న వీరు తెల్లవారుజామున మసీదు వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఉపవాసం విరమించుకున్నారు. మసీదు నుంచి పెద్ద ఎత్తున ర్యాలీగా గోరీల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గోరీల వద్దకు వచ్చిన పేదలకు దానధర్మాలు నిర్వహించారు. మండల కో-ఆప్షన్ సభ్యులు ఖాదరవల్లి, మత పెద్దలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సోమల: రంజాన్ పండుగ పురస్కరించుకుని మండలంలోని ముస్లిమ్స్ సోదరులు భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకున్నారు. సోమల, కందూరు, నవాబుపేట, ఇరికిపెంట, నంజంపేట, పెద్ద ఉప్పరపల్లి గ్రామాలలోని ముస్లిం సోదరులు ఉదయాన్నే మసీదులో ప్రార్థనలు నిర్వహించి అనంతరం పురవీధులలో ర్యాలీగా వెళ్లి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. నమాజ్ అనంతరం పేదలకు స్వీట్లు, డబ్బులు పంచి పెట్టారు.

పుంగనూరు: పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక ఈద్గా మైదానంలో పట్టణంలోని ముస్లిలందరూ గురువారం ఉదయమే చేరుకుని ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈద్గా మైదానం, మహమ్మదీయ మసీద్, నవలకు తోట, రామపల్లి సమీపంలో ఉన్న ఈద్గా మైదానంలో ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని ముస్లింలకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అలీమ్ బాషా శుభాకాంక్షలు తెలిపారు.

కార్వేటినగరం: ముస్లిం సోదరులు రంజాన్ పండుగను దాన ధర్మాలకు ప్రతీకగా జరుపుకుంటారు. గురువారం మండల కేంద్రంలోని మసీధులో ముస్లిం సోదరులు చిన్నపెద్ద తేడా లేకుండా నూతన దుస్తువులు దరించి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అదే విధంగా పేదలకు దాన ధర్మాలు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ క్రమంలో భాగంగా ఒక్కరినొకరు అలింగనం చేసుకుంటా ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని జామియా మసీదు నందు రంజాన్ సందర్భంగా గురువారం నమాజ్ చేసి చంద్రబాబు సీఎం కావాలని ప్రార్థనలు చేసినట్లు నాయకులు తెలిపారు. ప్రార్థనల్లో నాయకులు నౌషాద్, మహమ్మద్ అలీ, రహంతుల్ల ఖాన్, నియాజ్, సందాని, మాబాషా, సాబీర్, నిసార్‌అహ్మద్, జిలానీ బాషా, తాజు, అంజాద్, ఇర్ఫాన్, అజహర్ పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మండలంలోని నల్లవెంగనపల్లి పంచాయతీ వేపేరి, పచ్చికాపల్లంలో గురువారం రంజాన్ సందర్భంగా మసీదుల్లో ప్రార్థనలు చేశారు. అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

ఓజిలి: ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ పండుగను ముస్లిం సోదరులు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని, పలు గ్రామాల్లో ఈద్గా వద్ద ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. నిరుపేదలకు దానాలు చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు.

తిరుపతి సిటీ: రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక బాలాజీ కాలనీలోని ఈద్గా మైదానంలో తిరుపతి హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ నగర అధ్యక్షులు చిల్లీస్ హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అధినేత అంజి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.

సదుం: మండలంలోని మదీనా మసీదు, జామియా మసీదు, ఇక్లాస్ మసీదులలో ముస్లిం పెద్దలు, ముత్తవల్లీలు, ఇమామ్‌లు ఆధ్వర్యంలో గురువారం రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

రామకుప్పం: మండలంలో రంజాన్ పండుగ పర్వదినాన్ని ముస్లింలు అత్యంత ఘనంగా నిర్వహించుకున్నారు. గురువారం మండలంలోని విజలాపురం, బల్ల, గోరివిమాకులపల్లి, గెర్నేపల్లి, పల్లికుప్పం తదితర గ్రామాల్లోని మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో అబ్దుల్ సాబ్, సైఫుల్లా, సలాం సాబ్, అక్బర్, నయాజ్, సన్విద్ పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్: ముస్లిం ప్రజలు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో నెల రోజుల పాటు భక్తి శ్రద్ధలతో ఉపవాసం ఉండి గురువారం రంజాన్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం ప్రజలు వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా మంచి జరగాలని కోరుకుంటూ ఈ సందర్భంగా ముస్లిం ప్రజలందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీకాళహస్తి: రంజాన్ వేడుకలు పట్టణ వ్యాప్తంగా గురువారం ఘనంగా జరిగాయి. ముస్లింలు దర్గాలు, ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి వేర్వేరుగా స్థానిక ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

పలమనేరు: పట్టణంలో ఘనంగా రంజాన్ పండుగను జరుపుకున్నారు. ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు ఈద్ ముబారక్ తెలుపుకొన్నారు.

'మీ మేలు మరిచిపోను'

ప్రజాశక్తి-బాలాయపల్లి: కష్టపడి పనిచేసిన వారి మేలు మరిచిపోను అని టీడీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మీ సాయిప్రియ పేర్కొన్నారు. గురువారం మండలంలోని నిడిగిల్లు పంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారకే గుర్తింపు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మస్తాన్ నాయుడు, సత్యం నాయుడు, శ్రీహరి, రాజగోపాల్ నాయుడు, రామచంద్ర నాయుడు, ప్రభాకర్ నాయుడు, వెంకటాద్రి, కోటేశ్వరరావు, వెంకటకృష్ణా రెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక

మండలంలోని యాచవరం గ్రామ వాలంటీర్లు తాళ్లూరు ఉమా, లెక్కల సుజనా, చంతలా శివ, సంధ్యలు గురువారం టీడీపీలో చేరారు. టీడీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మిసాయి ప్రియ వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.

ఆదరించండి.. అభివృద్ధి చేస్తా: నెలవల

ప్రజాశక్తి-ఓజిలి: ఎమ్మెల్యే ఒక్క అవకాశం ఇచ్చి ఆదరించాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీ కోరారు. గురువారం మండలంలోని గద్దగుంట, జోఘలవారి కండ్రిగ, లక్ష్మీపురం, పాపిరెడ్డికండ్రిగ గ్రామాల్లో టిడిపి మండల అధ్యక్షులు విజయ్‌కుమార్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, పండ్లూరు రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, సూళ్లూరుపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడవాలన్నా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్న టిడిపిని గెలిపించి చంద్రబాబు నాయుడుని సీఎంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో నాయకులు ధనుంజయ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సత్య వరప్రసాద్ నాయుడు, వెంకటసుబ్బయ్య, ప్రకాష్ నాయుడు, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం రాజు, పుల్లయ్య, వెంకటేశ్వర్లు పలువురు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిక

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: వడమాలపేట మండలం ఎస్‌బిఆర్ పురంకి చెందిన వెంకటేశు, బాబు ఆధ్వర్యంలో 25కుటుంబాలు టీడీపీ నుంచి వైసీపీలో చేరారు. గురువారం వీరికి మంత్రి రోజా సోదరులు రాంప్రసాద్‌రెడ్డి వైసీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

అభివృద్ధి చేసి చూపిస్తాం: సునీల్ కుమార్

ప్రజాశక్తి-కోట: టీడీపీ అధికారంలోకి వచ్చిన తక్షణమే అభివృద్ధి చేసి చూపిస్తామని గూడూరు మాజీ టీడీపీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు. గురువారం కోట మండలంలోని తిన్నెలపూడి పంచాయతీలో నాయకులు సుష్మా రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సర్వోత్తమరెడ్డి, సురేష్‌బాబు, రమేష్, వెంకటకృష్ణయ్య, శ్రీనివాసులు, మురళి, తదితరులు ఉన్నారు.

టీడీపీలోనే బీసీలకు సముచిత స్థానం: సుధారెడ్డి

ప్రజాశక్తి-రామచంద్రాపురం(చంద్రగిరి): బీసీలకు టీడీపీ హయంలోనే సముచిత స్థానం కల్పించడం జరిగిందని టీడీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. గురువారం ఐతేపల్లి, పనపాకంలో జరిగిన జయహో బీసీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వైసిపి పాలనలో బీసీలు వెనకబడి పోయారని, బీసీ సంక్షేమానికి ఆనాడు చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు, వివిధ కార్పొరేషన్ల ద్వారా చేయూత అందించారని, ప్రస్తుత ప్రభుత్వం అవి అన్నీ అమలు చేయకుండా బీసీలను చిన్న చూపు చూస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం నాయుడు, గౌస్ బాషా పలువురు పాల్గొన్నారు.

జహంగీర్ ఖాన్ కుటుంబానికి
గురజాల పరామర్శ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జహంగీర్ ఖాన్ కొంతకాలం క్రితం అనారోగ్యంతో మతిచెందాడు. ఈక్రమంలో గురువారం చిత్తూరు అసెంబ్లీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ జహంగీర్ ఖాన్ కుటుంబ సభ్యులను సంతపేటలోని వారి నివాసంలో కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మాట్లాడుతూ జహంగీర్ ఖాన్ పార్టీ కోసం అందజేసిన సేవలను కొనియాడారు. జహంగీర్ ఖాన్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు ఈశ్వర్, మాజీ కార్పొరేటర్ సిఎం విజయ, మైనారిటీ నేతలు నౌషాద్, ఫైరోజ్, జాఫర్, అత్తు బాయ్, నవాజ్, అస్సర్, అబూల్, షరీఫ్, జిలానీ, గౌస్ పాల్గొన్నారు.

ఎమ్మెస్సీ నర్సింగ్‌లో
సేమంతికి పసిడి పథకం

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం నెల్లిమంద పంచాయతీ చింతలవారి పల్లెకు చెందిన ఈశ్వరయ్య కుమార్తె కొండేటి సేమంతి ఎంఎస్‌సి నర్సింగులో పసిడి పథకం సాధించినట్టు తెలిపారు. తండ్రి సాధారణ రైతు కావడంతో తన తండ్రి కష్టాన్ని బాధలను చూసి ఉన్నత చదువులు చదివి తండ్రికి మంచి పేరు తేవాలన్న ఉద్దేశంతో చిన్నప్పటినుండి కష్టపడి చదువుతూ ఎమ్మెస్సీ నర్సింగ్‌లో పసిడి పథకం సాధించినట్టు సేమంతి తెలిపారు. నెల్లూరు నారాయణ మెడికల్ కళాశాలలో చదువుతూ ఇటీవల విడుదలైన పరీక్ష ఫలితాలలో యూనివర్సిటీ పరిధిలో ఆరవ ర్యాంకు సాధించినట్టు కళాశాలలో మెడికల్ సూపర్నెంట్ హరిప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా బంగారు పథకాన్ని ప్రశంస పత్రాన్ని అందుకున్నట్లు ఆమె తెలిపారు. కాగా తన చదువు కోసం అభివద్ధి కోసం తన అక్క రమాదేవి పూర్తి సహకారాన్ని అందించినట్టు తెలిపారు.

మద్యం ప్రియులకు షాక్..!

- అమ్మకాలపై ఎన్నికల సంఘం ఆంక్షలు
- రూ.3 లక్షలకు మించి చేపట్టరాదని ఆదేశం
- అధిక ధరలకు బ్లాక్‌లో విక్రయాలు
- పట్టని అధికారులు

మద్యం దుకాణాల వద్ద బారులు తీరిన మద్యం ప్రియులు

ప్రజాశక్తి- పూతలపట్టు

సార్వత్రిక ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించిన ఎన్నికల సంఘం.. శాంతియుతంగా ఎన్నికల నిర్వహణ చేపట్టడంలో భాగంగా మద్యం అమ్మకాలపై ఆంక్షలు జారీ చేసింది. ఈ లెక్కన ఒక్కో మద్యం షాపులో రూ. 3లక్షలకు మించి మద్యం అమ్మకాలు చేపట్టరాదంటూ ఎన్నికల కమిషన్ నిబంధనలు జారీ చేసింది. ఒక్కొక్కరికి ఒక్కో బాటిల్ మాత్రమే అమ్మకానికి ఎన్నికల సంఘం నుంచి ఆదేశాలు వచ్చాయని దానికి అనుగుణంగా అమ్మకాలను చేపడుతున్నట్లు మద్యం నిర్వాహకులు చెబుతున్నారు. ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ఇది మంచి నిర్ణయమే అయినప్పటికీ మద్యం ప్రియులకు షాక్ తగిలినట్టు పలువురు అభిప్రాయపడుతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని మద్యానికి అనూహ్య డిమాండ్ పెరగడం అదే అదునుగా పక్కదారి పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి మద్యం సాయంత్ర సమయంలో దుకాణాల వద్ద బారులు తీరుతుంటారు. ఈ సమయానికి మద్యం షాపుల వద్ద ఎన్నికల సంఘం పెట్టిన నిబంధనల మేరకు లక్ష్యం పూర్తికావడంతో సాయంత్రం 7 గంటలకల్లా దుకాణాలు మూతబడుతున్నాయి. దీంతో మద్యం ప్రియులు గగ్గోలు పెడుతున్నారు. పలువురు ఏకంగా మద్యం నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఉదయం నుండి సాయంత్రం సమయానికి ఎక్కువ మంది కొనుగోలు చేసి బ్లాక్లో అద్దదారుల్లో అమ్మకాలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఒక్కో బాటిల్ పై రూ. 50ల వరకు అదనంగా అమ్మకాలు సాగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

గడిచిన గత పది రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతుందని.. బ్లాక్‌లో దొరుకుతున్న మద్యం ప్రభుత్వ దుకాణాలలో ఎందుకు అందుబాటులో లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికీ మద్యం ధరలను విపరీతంగా పెంచేసి కొన్నేళ్లుగా మందుబాబుల జేబులను ఎప్పుడు గుల్ల చేయగా తాజాగా ఎన్నికల సంఘం నిర్ణయంతో మద్యానికి అవాంఛిత డిమాండ్ ఏర్పడి బ్లాకులో కొనుక్కోవాల్సిన పరిస్థితుల్లో మందుబాబులు ఇవ్వమంటున్నారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మద్యం అమ్మకాలపై ప్రభుత్వ అధికారులు దష్టి పెట్టి మద్యం బాటిల్లు పక్కదోవ పట్టకుండా నిర్దేశించిన ధరకే మద్యం ప్రియులకు విక్రయించేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ప్రజా సంక్షేమానికి కృషి: మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి- పెద్దపంజాణి: జగన్మోహన్ రెడ్డి పాలనలో పేద, బడుగు, బలహీన వర్గాల అభివద్ధికి వారి సంక్షేమానికి కషి చేశారని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో వైసిపి ఎన్నికల బహిరంగసభను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ముఖ్యంగా ఈ మండలంలో ఒక కుటుంబపాలనతో ఎటువంటి అభివద్ధి నోచుకోలేదని ఇప్పుడు వైసీపీ ప్రభుత్వంలో అభివద్ధి చేస్తుంటే ప్రజలు మావెంటే ఉంటే ఓర్వలేక టిడిపి నాయకులు విమర్శలు చేయడం తగదని అన్నారు. రాబోవు ఎన్నికల్లో చిత్తూరు ఎంపీ స్థానానికి రెడ్డెప్పను, వెంకటే గౌడను మండలంలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అందుకోసం సర్పంచులు, ఎంపీటీసీలు ప్రతి వైఎస్ఆర్పిపి కార్యకర్త విశేషంగా కషి చేయాలని అన్నారు. ఎంపీ రెడ్డప్ప మాట్లాడుతూ పలమనేరు నియోజకవర్గంలో వెంకటే గౌడను గెలిపించడం ప్రతిష్టాత్మకంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తీసుకున్నారని అందుకోసం ప్రతి కార్యకర్తలను కషి చేయాలన్నారు. ఎమ్మెల్యే వెంకటే గౌడ మాట్లాడుతూ తన సొంత మండలం వీకోటలో ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో సమస్యల పరిష్కారానికి ఎంతటి ప్రాధాన్యత ఇచ్చానో అంతటి ప్రాధాన్యత తగ్గకుండా పెద్దపంజాణి మండలానికి ప్రాధాన్యతిస్తూ ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించానని మెజారిటీ సమస్యలను పరిష్కరిస్తూ వచ్చానని అన్నారు. కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ శ్రీనివాసులు, ఎంపీపీ రెడ్డప్ప, మండల కన్వీనర్ బాగారెడ్డి, జడ్పిటిసి సుష్మశ్రీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి : కృపాలక్ష్మి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: గంగాధర నెల్లూరు నియోజకవర్గం పెనుమూరు మండల కేంద్రంలోని శ్రీపార్వతీ పరమేశ్వర సమేత స్వామివారిని గురువారం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని కళత్తూరు కృపాలక్ష్మి, డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ప్రభుత్వ సలహాదారు మహాసముద్రం జ్ఞానేంద్ర రెడ్డి, సత్యవేడు పరిశీలకులు మహాసముద్రం దయాసాగర్‌రెడ్డి, ఎంపీ రెడ్డప్ప, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ గుణశేఖర్, సింగిల్ విండో చైర్మన్ వేల్మూరు బాబురెడ్డి దర్శించుకున్నారు. అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి ఆశీర్వచనం పలికారు. అనంతరం పెనుమూరు మండలానికి విచ్చేసిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని కపాలక్ష్మికి సత్యవేడు పరిశీలకులు మహాసముద్రం దయాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కేసి పల్లె గ్రామ పంచాయతీలో ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొని వైసీపీ గెలుపునకు కషి చేయాలని అభ్యర్థించారు. ఎంపీపీ మహాసముద్రం హేమలత సురేష్ రెడ్డి, మండల అధ్యక్షులు కామసాని విజయ్ కుమార్ రెడ్డి, జడ్పీటీసీ దొరస్వామి, ఏఎంసీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, గోవింద రెడ్డి, కామసాని యశోదరెడ్డి, లోకేష్ రెడ్డి పాల్గొన్నారు.

విజయమే అందరి లక్ష్యం : ఎంపిపి

ప్రజాశక్తి- కార్వేటినగరం: వైఎస్సార్సీపీ విజయమే లక్ష్యంగా పార్టీశ్రేణులు పనిచేయాలని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. గురువారం మండల పరిధిలోని సీడీకండ్రిగ గ్రామంలో స్థానిక సర్పంచ్ మంగమ్మ, ఎంపీటీసీ ధనాజ్ ధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ఐదేళ్ల అమలుచేసిన సంక్షేమ పథకాల లబ్ధిని, గ్రామాల్లో చేపట్టిన అభివద్ధిని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకొని ఫ్యానుగుర్తుపై ఓటు వేసి జీడీనెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుమార్తె కపాలక్ష్మిని, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ధనంజయవర్మ, ఆకుల గోపి, శ్రీనివాసులు యాదవ్, రాజారాం యాదవ్, ధనంజయ రెడ్డి పాల్గొన్నారు.

ఆ వైపా.. ఈ వైపా..

- నాడు.. మార్పు కావాలన్నారు..
- నేడు మనసు మార్చుకుంటున్నారు..
- పలమనేరు నేతల ముఖచిత్రాలు

ప్రజాశక్తి- వికోట

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పలమనేరు నియోజకవర్గంలో దశాబ్ద కాలంగా రాజకీయ ప్రత్యర్థులుగా మార్పు కావాలని పోరాడినవారు... నేడు మనసు మార్చుకుని తమ భవిష్యత్తుకు దారులు వెతుక్కుంటున్న పరిస్థితులు నెలకొంటున్నాయి. గత సార్వత్రిక ఎన్నికల్లో పలమనేరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నుంచి మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, వైసిపి నుంచి వెంకటే గౌడ, కాంగ్రెస్ పార్టీ నుంచి పార్థసారథి రెడ్డి పోటీ పడగా వెంకటే గౌడ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. గత కొద్ది సంవత్సరాలుగా పలమనేరు నియోజకవర్గంలో మార్పు తీసుకొస్తామని, ప్రజలకు మెరుగైన అభివద్ధిని అందించే లక్ష్యంతో యువ పారిశ్రామికవేత్త గణేష్ యాదవ్ స్వతంత్రంగా వివిధ కార్యక్రమాలతో నియోజకవర్గంలో కలియతిరిగారు.

ఎన్నికలు షెడ్యూల్ విడుదల కావడంతో ప్రధాన పార్టీలలో పోటీకి అవకాశం రాకపోవడంతో గత కొద్ది నెలలుగా స్తబ్దతగా ఉన్నారు. ఇదే అదనుగా వారి సహాయ సహకారం కోరేందుకు గంగవరం సాయి గార్డెన్‌లోని గణేష్ యాదవ్ ఇంటికి మాజీమంత్రి అమర్నాథ్ రెడ్డి ప్రస్తుత ఎమ్మెల్యే వెంకటే గౌడ వెళ్లి మర్యాదపూర్వకంగా విడివిడిగా కలుసుకున్నారు. ఇరువురిని సాదరంగా ఆహ్వానించిన గణేష్ యాదవ్‌ను రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని ఇరువురు నేతలు కోరారు.

అదేవిధంగా దశాబ్దకాలంగా మార్పు కోసం పలమనేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మరోనేత పార్థసారధి రెడ్డికి ఈసారి ఆ పార్టీ టికెట్‌ను కేటాయించకపోవడంతో మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి పెద్దపంజాణి మండలం వలసపల్లిలోని వారి స్వగ్రహానికి వెళ్లి కలసి నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు. అదేవిధంగా గతంలో టిడిపి అభ్యర్థిగా అమర్నాథరెడ్డిపై పోటీ చేసి ఓడిపోయిన ఆర్వి సుభాష్ చంద్రబోస్ ఇటీవల ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. ప్రజల్లో నాడు మార్పు కోసం ప్రయత్నించిన నేతలు నేడు తమ మనసు మార్చుకుంటూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. మారుతున్న నేతల స్వభావం రాబోవు ఎన్నికల్లో ఏ నేత తలరాతను మార్చుతుందోనని సామాన్య ప్రజలు చర్చించుకుంటున్నారు.

మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ని ఆహ్వానిస్తున్న గణేష్ యాదవ్ - ఎమ్మెల్యే వెంకటే గౌడ్ కు స్వాగతం పలుకుతున్న గణేష్ యాదవ్

ఆకట్టుకున్న సాసవల చిన్నమ్మ కథ డ్రామా

సాసవల చిన్నమ్మ కథ నాటిక ప్రదర్శన

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల దళితవాడలో బుధవారం రాత్రి సాసవల చిన్నమ్మ కథ డ్రామా గ్రామస్తులను ఆకట్టుకుంది. రాత్రి 9గంటలకు ప్రాంతంలో గణపతి ప్రార్ధనతో ప్రారంభమైన సాసవల చిన్నమ్మ కథలోని ప్రదర్శన కారులు తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ చిన్నమ్మ కథ నాటకం రూపంలో ప్రజలకు ఆకట్టుకునే విధంగా ప్రదర్శించారు. ఆమె పడిన బాధలు, కష్టాలు ప్రదర్శనలో ప్రదర్శిస్తూ ఉంటే గ్రామస్తులు ఆసక్తిగా ఉంటూ కథలో లీనమై కంటతడి పెట్టారు. కార్యక్రమంలో హార్మోనిస్టు, తపలిస్టు, 11మంది కళాకారులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న వెంకటేశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ముందస్తు ఏర్పాట్లను నగిరి నియోజకవర్గ ఆర్వో, ఆర్డీవో వెంకటేశ్వరరెడ్డి, పుత్తూరు మున్సిపల్ కమిషనర్ కెఎల్ఎం రెడ్డిలు పరిశీలించారు. పుత్తూరు పురపాలక సంఘం పరిధిలోని 43 పోలింగ్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. అక్కడ కావలసిన ఏర్పాట్లు, కల్పించాల్సిన మౌలిక సదుపాయాలను సిబ్బందికి సూచించారు. అధికారులు చంద్రశేఖర్ రెడ్డి, మూర్తి, వేణు, మనోహర్, కార్తీక్, హేమ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి: ఎస్ఐ

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఎస్ఐ వెంకట నరసింహులు తెలిపారు. గురువారం బీఎన్ కండ్రిగలో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలను డ్రైవర్లకు వివరించారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-నాయుడుపేట: మున్సిపాలిటీ పరిధిలోని తుమ్మూరు, భరత్ నగర్ సచివాలయం వద్ద తిరుపతి జిల్లా విద్యార్థి విభాగ కార్యదర్శి మేర్లపాక వెంకటేష్ న్యాయవాది మేర్లపాక శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి కామిరెడ్డి మోహన్ రెడ్డి విచ్చేశారు. యాచకులకు, పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు.

గూడూరు టౌన్: పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో పాత బస్టాండ్‌లో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి దాతగా డిఎస్ఆర్ మొబైల్స్ షోరూం అధినేత సుధీర్ వ్యవహరించారు. మొబైల్స్ షోరూం 6వ వార్షికోత్సవ సందర్భంగా కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ దాతలు సహకారంతో తమ సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, దాతల సహకారం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో సంస్థ ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు వాకాటి రామ్మోహన్ రావు, పి.డి.కరీముల్లా, ఐటిఐ ప్రభాకర్, రాధయ్యా, రాము, కోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గూడూరు టౌన్‌లో చలివేంద్రం ప్రారంభిస్తున్న దాతలు

వ్యక్తిత్వ వికాసంతో సంతోషకరమైన జీవితం

ప్రజాశక్తి-క్యాంపస్: ప్రతి ఒక్కరూ వ్యక్తిత్వ వికాసంతో సంతోషకరమైన జీవితం గడపవచ్చని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు సత్య నగేష్ తెలిపారు. తిరుపతి శ్వేత భవనంలో రెండు రోజులపాటు టీటీడీ ఉద్యోగులకు వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య నగేష్ మాట్లాడుతూ టీటీడీలో ఉద్యోగ విధులు నిర్వహించే ఉద్యోగులు ఆయా ప్రాంతాల్లో వివిధ సందర్భాల్లో, వివిధ సమయాలలో పని ఒత్తిడికి గురి అవుతుంటారని, ఆ ఒత్తిడిని తగ్గించేందుకు ఈ శిక్షణా కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టీటీడీ ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శ్వేత సంచాలకులు భూమన సుబ్రమణ్యం రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సైబర్ నేరాలు, సోషల్ మీడియా దుష్ప్రచారాలు, వంటి వాటిపై కూడా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా అర్చకులు, డ్రైవర్ల ఆరోగ్య సమస్యలపై అధ్యయనం చేసి వారికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. టీటీడీ ఉద్యోగులకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రాబోవు రోజుల్లో మరిన్ని శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో టీటీడీ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉంటా: నేదురుమల్లి

ఎన్నికల ప్రచారంలో రామ్‌కుమార్ రెడ్డి

ప్రజాశక్తి-బాలాయపల్లి: వెంకటగిరి నియోజకవర్గ రైతులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలందరికీ మేలు చేస్తానన్నారు. అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదన్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, దేవికా చౌదరి, తులసి రెడ్డి, వెంకటరమణారెడ్డి, గోపాల్‌యాదవ్, నీలకంఠం, రామయ్య, మల్లి కార్జున్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి: సునీల్ కుమార్

ప్రజాశక్తి-కోట: టీడీపీ అధినేత చంద్రబాబు రాష్ట్రానికి సీఎం అయితేనే అభివృద్ధి మెరుగుపడుతుందని గూడూరు మాజీ టిడిపి ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని తిమ్మనాయుడు పాలెంలో ఎన్నికల ప్రచారాన్ని సీనియర్ నాయకులు మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు సీఎం అయితే ప్రజలందరూ సుభిక్షంగా ఉంటారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రాన్ని పరిపాలించిన జగన్మోహన్ రెడ్డి హయాంలో ప్రజలందరూ నిరాశకు గురయ్యారన్నారు. ఇప్పటికైనా అభివృద్ధి మార్గంలో నడిపించే నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాధాకృష్ణారెడ్డి, సర్వోత్తమ రెడ్డి, షేక్ జలీల్ అహ్మద్, మధు యాదవ్, రమేష్, వెంకటకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఐక్యంగా గెలుపునకు కృషి చేద్దాం'

- ఏకమైన పిచ్చాటూరు టీడీపీ నాయకులు

ప్రజాశక్తి-పిచ్చాటూరు: పిచ్చాటూరు టీడీపీలో చాలా కాలంగా వర్గ విభేదాలతో ఒకరికొకరు దూరంగా ఉంటున్న నాయకులు ఎట్టకేలకు ఏకమైయ్యారు. గురువారం టీడీసీ సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల నాయకులంతా ఒక్కచోటకు చేరారు. ఆదిమూలం మాట్లాడుతూ టీడీపీ విజయానికి ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సత్యవేడు ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఇలంగోవర్ రెడ్డి, తిరుమల రెడ్డి, సతీష్ నాయుడు, పద్మనాభ రాజు, రవి నాయుడు, బాలరాజు, పద్మనాభం రాజు (పద్దు), వాసు నాగరాజు, నాగలాపురం ఎంపీపీ మురళి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం టీడీపీని గెలిపించండి: మాజీ ఎంపీపీ

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రాష్ట్ర అభివృద్ధి కోసం టీడీపీని గెలిపించాలని పుత్తూరు మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య ఓటర్లను కోరారు. గురువారం మండలంలోని గోపాలకృష్ణాపురంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. నగరి ఎమ్మెల్యేగా గాలి భానుప్రకాష్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కరుణయాదవ్, కుమార్, గంగయ్య, హేమావతి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

'బీసీలకు అధిక ప్రాధాన్యం'

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: పెళ్లకూరు మండలంలోని తాల్వాయిపాడులో గురువారం గంగా బత్తిన శ్రీనివాసులు, రామకృష్ణయ్య ఆధ్వర్యంలో టీడీపీ బీసీ ఐక్య వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మురళి రెడ్డి, మండల ప్రెసిడెంట్ సంచి కృష్ణయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ప్రధాన సూత్రధారి చంద్రబాబు అని, మహిళలకు పురుషులతో సమానంగా హక్కులను కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మరలా రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే కలిసికట్టుగా చంద్రబాబును గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మధు నాయుడు, బాలయ్య, భాస్కరయ్య, వెంకటాచలపతి, గోపి, సుబ్బయ్య, యుగంధర్, ప్రసాద్ నాయుడు, శివకుమార్, గురవయ్య, వెంకటసుబ్బయ్య, బాలరాజు పలువురు పాల్గొన్నారు.

జోరుగా ప్రచారం

ప్రజాశక్తి-వెంకటగిరిరూరల్: వెంకటగిరి మండలంలోని పాపమంభాపురం, కుప్పంపల్లి, కందనలపాడు గ్రామాల్లో వైసీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం వైసీపీ మండల అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి అధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, రాజారెడ్డి, హరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిక

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: నారాయణవనం మండలంలోని కసింమిట్ట పంచాయతీ ఇప్పత్యాంగల్ గ్రామంలో వైసీపీ సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన సమక్షంలో టీడీపీకి చెందిన పలువురు వైసీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో నాయకులు గోపాల్, మునివేలు, ధ్యానివేల్, గోవిందరాజులు, కుమార్ పలువురు ఉన్నారు.

సుడిగాలి పర్యటన

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని కంచనపుత్తూరు పంచాయతీలో వైసీపీ నాయకులు జ్ఞానకుమార్ ఆధ్వర్యంలో గురువారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. వైసీపీని గెలిపించాలని కోరారు. నాయకులు గురవయ్య, ప్రసాద్, వెంకటేష్, మల్లి, హేమంత్, శివ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆర్థిక అందజేత

ప్రజాశక్తి-కోట: మండలంలోని గూడలి పంచాయతీ పరిధిలోని ప్రకాశం కాలనీకి చెందిన కటికాల నారాయణకు శ్రీ శిరిడి అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో రూ.వేయి అందజేశారు. గురువారం శ్రీ శిరిడి అక్షయ సేవా సమితి నిర్వాహకులు అల్లం రమణయ్య చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బాబురావు ఉన్నారు.

ఆదర్శమూర్తి జ్యోతిరావు పూలే

గొప్ప వ్యక్తి పూలే : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: బడుగు బలహీన వర్గాల మహిళలకు చదువు ఎంతో అవసరమని గుర్తించిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు. గురువారం జిల్లా బిసి కార్పొరేషన్ ఈడి శ్రీదేవి, జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికారత అధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మితో కలసి మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతి సందర్భంగా పట్టణంలోని పిసిఆర్ సర్కిల్ నందు ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


చిత్తూరు కలెక్టర్ షన్మోహన్

జయంతి వేడుకల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

150 సంవత్సరాల క్రితం సనాతన పేరుతో


చిత్తూరులో సిపిఎం నాయకులు

ప్రజలను మోసగించడాన్ని సంస్కృతికరణ అని చాటి చెప్పిన గొప్ప మేధావి మహాత్మ జ్యోతిరావు పూలే అని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు అన్నారు. పూలే జయంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో చిత్తూరులోని పూలే విగ్రహానికి మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా నాయకులు కే.సురేంద్రన్, రాజశేఖర్, వెంకటేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

బడుగు వర్గాల ఆశాజ్యోతి పూలే...

బడుగు బలహీనర్గాలకు ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా రావు పూలే అని చిత్తూరు ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, గురజాల జగన్మోహన్, టిడిపి జిల్లా అధ్యక్షుడు సిఆర్.రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్‌లు పేర్కొన్నారు. గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా టిడిపి కార్యాలయంలో అలాగే పీసిఆర్ కూడలిలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పూలే జయంతి ఓ గొప్ప పండగ : టీటీడీ చైర్మన్ భూమన

ప్రజాశక్తి- తిరుపతి సిటీ : నాలుగు వేల సంవత్సరాలకు పైగా

తిరుపతిలో టీటీడీ చైర్మన్ భూమన

కుల వ్యవస్థతో కునారిల్లి పోయిన భారతావనికి జాగతిగా ఆవిర్భవించిన మహనీయుడు పూలే అని, అణగారిన వర్గాలకు జ్యోతిరావు పూలే ఓ కరదీపిక, అణిచివేతకు గురైన వారికి పూలే జయంతి ఓ గొప్ప పండుగని తిరుపతి ఎమ్మెల్యే, భూమన కరుణాకర్ రెడ్డి కొనియాడారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి గురువారం పూలమాలేసి నివాళులర్పించారు. మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్లు అభినయ రెడ్డి, ముద్ర నారాయణ పాల్గొన్నారు.

బడుగుల అభ్యున్నతికి పూలే కృషి:
ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు అన్నారు. పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తిరుపతి మ్యూజిక్ కాలేజీ సర్కిల్లో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలనేసి నివాళులర్పించారు. టిడిపి నేతలు నరసింహులు యాదవ్, కోడూరు బాలసుబ్రహ్మణ్యం, ఆర్‌సి మునికష్ణ, జనసేన నాయకులు పసుపులేటి హరిప్రసాద్, ఆనంద్ పాల్గొన్నారు.

పూలే ఆశయ సాధనకు కృషి
ఎపిఎస్ పిడిసిఎల్ డైరెక్టర్ ఎన్వీఎస్ సుబ్బరాజు

నేటి సమాజంలోని ప్రతి ఒక్కరూ మహాత్మా

తిరుపతి ఎపిఎస్ పిడిసిఎల్ ఆఫీసులో

జ్యోతిరావు పూలే ఆశయాల సాధనకు కషి చేయాలని ఎపిఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (టెక్నికల్, హెచ్ఆర్ డి) ఎనివిఎస్ సుబ్బరాజు కోరారు. ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎపిఎస్పిడిసిఎల్ చీఫ్ జనరల్ మేనేజర్లు వై. లక్ష్మీ నరసయ్య, కె. గురవయ్య, జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

గూడూరు టౌన్: అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలేను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని గూడూరు సిపిఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్అండ్ బి కార్యాలయం పక్కనున్న పూలే విగ్రహానికి కెవిపిఎస్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళి అర్పించారు. సిఐటియు నాయకులు బివి.రమణయ్య, సురేష్, పి.మణి, టి.రామిరెడ్డి, కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్ పాల్గొన్నారు.

నాయుడుపేట: అణగారిన కులాలకు విద్యా ప్రదాత, కుల

గూడూరు కెవిపిఎస్ ఆధ్వర్యంలో..

వ్యవస్థ నిర్మూలన పోరాటయోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో గల మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహానికి నియోజకవర్గ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం

నాయుడుపేటలో...

దీపిక, కౌన్సిలర్లు ధారా రవి, షబ్బీర్, వెంకటేష్ నివాళు లర్పించిన పలువురు నాయకులు. పాకాల మండలంలో టిడిపి నాయకులు, కెవిపిఎస్ నాయకులు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

తిరుపతి(మంగళం): మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా తిరుపతి నగర పరిధిలోని బాలాజీ కాలనీ వద్ద ఉన్న పూలే విగ్రహానికి టిడిపి నాయకులు కరణం హిమ్మత్, టిడిపి బీసీ సాధికారత రాష్ట్ర కమిటీ సభ్యులు సత్తు మధుసూదన్ యాదవ్, లోకనాథం యాదవ్, ముని యాదవ్, బాలరాజు, నాదెండ్ల ప్రసాద్ పూలే విగ్రహానికి నివాళులర్పించారు.

రామకుప్పం: మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతిని టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. టిడిపి మండల అధ్యక్షులు ఆనంద రెడ్డి, నేతలు నరసింహులు, నారాయణ చారి, టీవీ రవి, సుబ్రి, వెంకటాచలం పాల్గొన్నారు.

వికోటలో..

వి కోట: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను మండలంలోని వివిధ దళిత, బీసీ సంఘాల నేతలు గురువారం ఘనంగా నిర్వహించారు.

పుత్తూరుటౌన్: కుల వ్యవస్థను పెకిలించిన ఉద్యమాల అధ్యుడు మ్రహాత్మ జ్యోతిరావు పూలే అని చిత్తూరు జిల్లా టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి అన్నారు. తిరుపతి జిల్లా బాలాజీ కాలనీలో ఉన్న పూలే విగ్రహానికి గజమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

పూతలపట్టు: మండల కేంద్రం అంబేద్కర్ భవనంలో గురువారం జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జీవరత్నం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్పంచులు మాస్లామని, ఎమ్మెస్ మనీ, డాక్టర్ మునిరత్నం పాల్గొన్నారు.

పూతలపట్టులో..

ముందస్తు అనుమతి తప్పనిసరి

జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

సార్వత్రిక ఎన్నికలు -2024 నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉందని, కనుక ఏ కార్యక్రమం నిర్వహించాలన్న సంబంధిత నిర్వాహకులు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వారి వద్ద ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ ఎస్. షన్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా నిర్వాహక కమిటీలు ఎటువంటి చాటింపులు కానీ, ప్రచారాలు కానీ చేయరాదని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

సమస్యలు పరిష్కారానికి తొలి ప్రాధాన్యత: అమరనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రాగానే మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తామని మాజీమంత్రి అమర్నాథ్ రెడ్డి అన్నారు. గురువారం తుర్లపల్లి పంచాయతీ మల్లసముద్రం, వీరప్పల్లి పంచాయతీలోని మంగప్పల్లి, వీరప్పల్లి, కొత్త వీరప్పల్లిలలో మాజీ మంత్రి అమరనాథరెడ్డి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. రంజాన్ పండగను పురస్కరించుకొని మల్లసముద్రం గ్రామంలోని మైనారిటీ సోదరులను ఆయన కలసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక గ్రామంలోని సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం వీరప్పల్లిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఒక అవకాశం ఇవ్వండి

యువతకు ఉద్యోగావకాశాలు కలిపిస్తా
ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్

ప్రజాశక్తి- వెదురుకుప్పం, కార్వేటినగరం:

జిడి నెల్లూరు ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇవ్వాలని డాక్టర్ బిఎం.థామస్ ఓటర్లను కోరారు. గురువారం మండలంలోని ఆలత్తూరు గ్రామపంచాయతీలోని కొత్తూరు, ఈడిగపల్లి, టిటి కండిగా గ్రామలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తనన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివద్ధి చేసి చూపిస్తామని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అక్రమకేసులు అవినీతి తప్ప అభివద్ధి శూన్యమన్నారు. రానున్న ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని జోష్యం చెప్పారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు మెగా డీఎస్సీ మొదట సంతకం చేస్తారని యువతకు హామీ ఇచ్చారు. రాష్ట్ర పరిశీలకులు రవి ప్రకాష్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వరరాజు, అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, కార్యదర్శి రాజేంద్రరెడ్డి, పరంధాం, మోహన్, ధనగిరి, ప్రకాష్, జనార్ధన్‌రాజు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం చేస్తున్న డాక్టర్ థామస్

నేడు సదుంలో మంత్రి పర్యటన

ప్రజాశక్తి -సదుం: సార్వత్రిక ఎన్నికలలో భాగంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి 12వ తేదీ శుక్రవారం సదుంలో పర్యటించనున్నట్లు వైసిపి మండల పార్టీ అధ్యక్షులు రెడ్డప్పరెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. తాటిగుంట పాల్యేం గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద నుండి ఎన్నికల పర్యటన ప్రారంభించనున్నారు. అనంతరం యర్రాతివారిపల్లి, బూరగమంద, మొరవపల్లి, జోగివారిపల్లి, చెరుకువారిపల్లి, నడిగడ్డ, తిమ్మానాయునిపల్లి, గొంగివారిపల్లి, అమ్మగారిపల్లి, రెడ్డివారిపల్లి, చింతపర్తివారిపల్లి, కంభంవారిపల్లి, పాలమంద, 79-ఎ చింతమాకులపల్లి, చింతల వారి పల్లి, ఊటుపల్లి గ్రామపంచాయతీల్లో పాల్గొంటారని తెలిపారు.

పరిశోధన క్వాలిఫికేషన్ పరీక్ష

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పరిశోధన క్వాలిఫికేషన్ పరీక్షకు సంబంధించి పరీక్షల తేదీలను మే 2, మే 4న నిర్వహిస్తున్నట్లు పరీక్షలు నియంత్రణ అధికారికి దామ్లా నాయక్ తెలిపారు. పరిశోధకులు ఇప్పటికే పరీక్ష పేజీలు చెల్లించారని దాని ప్రకారంగా రెగ్యులర్, పార్ట్ టైం పరిశోధక విద్యార్థులు పరీక్ష తేదీలను గుర్తించుకొని పరీక్షలకు హాజరు కావాలని సూచించారు. ఈ పరీక్షలను మే 2 తేదీ ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు రీసెర్చ్ మెథడాలజీ పైన పరీక్ష, నాలుగవ తేదీ ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు సంబంధిత టాపిక్ పైన పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈసమాచారాన్ని గుర్తు పెట్టుకొని పరీక్షలకు హాజరుకావాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీకు షాక్

ప్రజాశక్తి- చిత్తూరుడెస్క్: నగరి రూరల్ మండలలోని క్రిష్ణారామాపురంకు చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు భూపాల్ రెడ్డి తన అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ టిడిపి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. దీంతో నగరి రూరల్ మండలంలో భారీ షాక్ తగిలిందని చెప్పక తప్పదు. అలాగే నగరి మున్సిపాలిటీ నెత్తం కండ్రిగ ఎస్టీ కాలనీ వైసీపీకు చెందిన 120 మంది గాలి భానుప్రకాష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

భానుడి భగభగ..మీటరు గిరగిరా..

40 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదు - నిర్మానుష్యంగా ప్రధాన కూడళ్లు

ప్రజాశక్తి - కడపఅర్బన్

నడినెత్తిన సూరీడు..తాండవం చేసేదుకు సిద్ధమయ్యాడు. పెరుగుత్నే ఎండలు పల్లె..పట్టణ వాసుల ను ఉక్కిరిబిక్కిరి చేయడం మొదలైంది. భానుడు తన ప్రభావాన్ని రోజురోజుకు పెంచుతున్నాడు. జిల్లాలో అప్పుడే 40 డిగ్రీల మార్కును చేరడం గమనార్హం. రానున్న రోజుల్లో పరిస్థితి మరింత తీవ్రరూపం దాల్చే అవకాశం లేకపోలేదు. ఈ నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకో వాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. గతంలో ఏప్రిల్ చివరి వారం నుంచి వేసవి తీవ్రత పెరిగేది. ఈ సారి మొదటి వారం నుంచే ఈ స్థాయిలో ఎండలు ఉండటంపై ఆశ్చర్యపోతున్నారు. జిల్లాలో వారం రోజులుగా వేసవి తీవ్రత పెరుగుతోంది. మధ్యాహ్నం వేళ బయటకు వెళ్లేందుకు ప్రజలు జంకుతున్నారు. మే నెలలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. కాగా ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు ఎసిలు, కూలర్లు వాడకం పెరగడంతో విద్యుత్ బిల్లులు తడిసిమోపెడవుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నిర్మానుష్యంగా రహదారులు

వారం పదిరోజులుగా ఎండల తీవ్రత పెరగ డంతో జనం అల్లాడిపోతున్నారు. నిత్యం రద్దీగా ఉండే కడప జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారులన్నీ బోసి పోయి కనిపిస్తున్నాయి. అత్యవసరం ఉంటేనే తప్ప ఎవరూ బయటకు వెళ్లని పరిస్థితి నెలకొంది. తప్పని పరిస్థితుల్లో బయటకు వచ్చిన ఉదయం 11 గంటలకే ఇళ్లకు చేరేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ సమయంలో ఎండవేడిమి నుంచి ఉపశ మనం పొందేందుకు జనం నానాపాట్లు పడుతున్నారు. రక్షణగా గొడుగులు, టోపీలు, కళ్లద్దాలు, హెల్మెట్లను ధరించ డంతో పాటు చల్లదనం కోసం నిమ్మ, చెరుకు రసాలు, ఇళ్లు, దుకాణాల్లో ఉంటు న్నప్పటికీ ఎండ తీవ్రత కారణంగా కూలర్లు, ఏసీలను ఆశ్రయిస్తున్నారు

తడిసిమోపెడవున్న ఖర్చులు

ద్విచక్రవాహనాలను వేడి నుంచి రక్షించుకోవడానికి దారపు పట్టలు, చలువ పరదాలు కొనుగోలు చేసి అమర్చు తున్నారు. ఒక్కో పట్ట ధర రూ.100 నుంచి రూ.300 వరకు విక్రయిస్తున్నారు. ట్రంక్ రోడ్డు, ఏడురోడ్లు, రైల్వేస్టేషన్ రోడ్డులో వీటి వ్యాపారం జోరుగా సాగుతోంది. వాస్తవా నికి ఇవి అంత ధర కాకున్నా ఎండ తీవ్ర తను బట్టి వాహనదారులు తప్పక వాడుతా రని మోతెక్కిస్తున్నారు. ఇది వరకు ఒక్కో టోపీ రూ.60 నుంచి రూ.వంద పలికేది. ఇప్పుడు గరిష్ట ధర రూ.200కి చేరింది. ఉష్ణోగ్రతలు ఎక్కువ కావడంతో దాహం తీర్చుకోవడానికి ఎన్నిలీటర్లు నీరు తాగినా ప్రయోజనం కానరారు. శీతల పానీయాల్లో ఐస్ విపరీ తంగా వేసుకుని తాగుతున్నారు. ఇది ప్రమాదకరమని తెలి సినా మితిని పాటించరు. ఎండల తీవ్రత కారణంగానే టోపీలు ఎక్కువగా అమ్ముడుతోతున్నాయని వ్యాపారాలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రూ.80 వేలు విలువైన వ్యాపారం నమోదవుతోందని ఓ వ్యాపారి వివరించారు. కూలింగ్ గ్లాసెస్ బాగా విక్రయిస్తున్నారు. వీటి వ్యాపారం రోజుకి రూ.లక్ష వరకు ఉంటోంది. ఎండతీవ్రత కారణం గానే వాటి ధరలూ పెరిగాయని వివరించారు. వ్యాపా రులు. జిల్లాలో వేసవిలోనే వచ్చే మధురఫాలాలు తాటి ముం జలు. వీటిని తింటే శరీర ఉష్ణోగ్రత సమతుల్యాత సాధ్యమ వుతుంది. తాటిమంజులు లేతగా ఉన్నవి తినాలని వైద్యులు చూచిస్తున్నారు. ఆవి చిన్న పిల్లలకూ ఎంతో ఆరోగ్యదాయకమని వివరిస్తున్నారు. నగరంలోని వన్‌టౌన్, ఆకులవీధి వద్ద చిరువ్యాపారులు వీటిని విక్రయిస్తున్నారు.

నిర్మానుష్యంగా మారిన ఐటిఐ సమీపంలోని ఫ్లైఓవర్ వంతెన

టీడీపీలో చేరిన డాలర్స్ గ్రూప్ అధినేత

చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరుతున్న డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజాశక్తి-రామచంద్రాపురం: తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్ల పల్లెకి చెందిన డాలర్స్ గ్రూప్ అధినేత దివాకర్‌రెడ్డి గురువారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో వున్న చంద్రబాబును కలిసి కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు వైసీపీ నాయకులు చిన్ని, దుర్వాసుల రెడ్డి, ఢిల్లీ, బాల శంకర్, చంద్ర, గురుమూర్తి, ప్రవీణ్ రెడ్డి, మధు, రంజిత రెడ్డి, వెంకటేష్ రెడ్డి, మధుసుధన్ రెడ్డి తదితరులు పార్టీలో చేరారు. వీరందరికీ నారా చంద్రబాబు నాయుడు టీడీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పులివర్తి నానిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ నాయకులకు చంద్రబాబు సూచించారు.

ఘనంగా కస్తూర్బా గాంధీ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ:

కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ 155వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ రోడ్‌లోని కస్తూర్బా కేంద్ర ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఆ సంఘం చైర్మన్ డాక్టర్ పిసి రాయల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. స్వాతంత్ర ఉద్యమంలో త్యాగానికి, సేవలకు, మౌనంగా నిలిచిన ఆమె చిరస్మరణీయమని కొనియాడారు. అంటరానితనం, వితంత వివాహాలు వంటి సాంఘిక సంస్కరణలకు ఆమె మద్దతునిచ్చారు అని గుర్తు చేశారు. అనంతరం పలువురికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ ట్రస్ట్ సభ్యులు రుద్రరాజు శ్రీదేవి, ఆ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

25న ఉచిత ఖత్నా

ప్రజాశక్తి-పీలేరు

ఉచిత ఖత్నా కార్యక్రమాన్ని ముస్లిం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు అతికా షఫీ తెలిపారు. గురువారం ఆయన ఈ మేరకు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ప్రతి ఏడులాగే ఈ సంవత్సరం కూడా ఈనెల 25న పీలేరు పట్టణంలోని అక్సా మసీదులోను, 29న కలికిరి మండలం గడి గ్రామంలోని ఉర్దూ పాఠశాలలో ఉచిత ఖత్నా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ అవకాశాన్ని ఆయా ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

యల్లటూరును కలిసిన 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

గురువారం మన్నూరులోని యల్లటూరు భవన్ నందు టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రాజును శ్రీనివాసరాజు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎన్‌డిఎ కూటమిలో భాగంగా తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి సుబ్రహ్మణ్యం, బిజెపి పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ల విజయానికి చేయాల్సిన భవిష్యత్తు కార్యాచరణ పట్ల ఇరువురు నేతలు చర్చించుకున్నారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి యల్లటూరు శివరామరాజు, సుండుపల్లె మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు మహేష్ నాయుడు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, కడిమెల్ల శ్రీనివాసరాజు, ఆకుల చలపతి, సి.వెంకట సుబ్బరాజు, మాజీ సర్పంచ్ మామిళ్ళ శ్రీహరి, తెలుగు యువత అధ్యక్షులు మునగపాటి వెంకటరమణ అవ్వారి మహేంద్ర, హరినాథ్ రెడ్డి, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ చైర్మన్‌గా భూమనను తొలగించాలి

- ఈసీకి జనసేన ఫిర్యాదు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: టీటీడీ చైర్మన్‌గా ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిని తొలగించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి గురువారం జనసేన ఫిర్యాదు చేసింది. తిరుపతి ఎమ్మెల్యేగా ఉంటున్న కరుణాకర్ రెడ్డి తనయుడు రానున్న ఎన్నికల్లో తమ ఎమ్మెల్యే అభ్యర్థిగా వైసీపీ ప్రకటించిన విషయాన్ని సీఈఓ దృష్టికి తీసుకెళ్లారు. జనసేన పార్టీ నుంచి రాష్ట్ర అధికార ప్రతినిధి శివకుమార్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి, అజయ్ కుమార్‌లు సిఓఈ ముఖేష్ కుమార్ మీనాను కలిసి వినతిపత్రం అందజేశారు.

తిరుత్తణి సుబ్రమణ్యస్వామిని దర్శించుకున్న మంత్రులు

ప్రజాశక్తి-చిత్తూరుడెస్క్:

తిరుత్తణి సుబ్రమణ్యస్వా మిని పంగుణికృత్తికను పురస్కరించుకొని మం త్రులు పెద్దిరెడ్డి, ఆర్కేరోజా కుటుంబ సమేతం గా దర్శించుకున్నారు. గురువారం ఉదయం ఆలయానికి విచ్చేసిన వారు ఆలయ ప్రదక్షిణం చేసి సుబ్రమణ్యస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అర్చనల్లో పాల్గొని దర్శించుకున్నారు.

కాంగ్రెస్ అధికారంతోనే అభివృద్ధి సాధ్యం: గోపి

ప్రజాశక్తి-రామకుప్పం: రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపుతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని కుప్పం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల గోపి పేర్కొన్నారు. గురువారం మండలంలోని చల్దిగానిపల్లిలో నేతలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాలక్ష్మి పథకం ద్వారా ఏడాదికి రూ.లక్ష, ఉపాధి హామీ వేతనం నాలుగు వందలకు పెంపు, రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ, ఐదు లక్షలతో ఇందిరమ్మ గృహాలు, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు.

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రత్యేక హోదా సాధ్యపడుతుందన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చంద్రప్ప, మునస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

ప్రజాశక్తి-వాల్మీకిపురం వెయ్యేళ్ల చరిత్ర కలిగిన వాల్మీకిపురం శ్రీ పట్టాభిరామాలయంలో గురువారం బ్రహ్మోత్సవాలకు అంకుర్పాణ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి మూలవర్లకు అభిషేకం, తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన, శాత్తుమొర తదితర సేవలను నిర్వహించారు. సాయంత్రంలో ఆలయంలో కలశస్థాపన, హోమాది కార్యక్రమాలు నిర్వహించి, వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహించారు. ఆలాగే సాయంత్రం రామభక్తులు శ్రీరామ దీక్షవ్రతమాలను ధరించారు. అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు భక్తులకు మాలధారణ చేశారు. వీరు 11రోజుల పాటు బ్రహ్మోత్సవాల్లో వాహన సేవలు, స్వామివారి కల్యాణోత్సవం, రథోత్సవం తదితర కార్యక్రమాల్లో భక్తులకు సేవలు అందించనున్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకటస్వామి, అర్చకులు క్రిష్ణప్రసాద్ భట్టర్, క్రిష్ణరాజు భట్టర్, ఆలయ అధికారి కృష్ణమూర్తి, నాగరాజ పాల్గొన్నారు.